




# పులిని మింగిన మేక

( నకోసం వెదుక్కుంటూ ఞ చ్చేఎరకోసం చాలారోజు ౬ గా ఎదురు చూస్తోంది ౬ కవిలో ఓ పులి. అది వయసులో వుండగా జ తువులన్నీ భయపడ్తూ, రోజుకొకటిగా వచ్చి ఆహా ం అయ్యేవిట! కాలం మారింది. పాపం! పులికి వయ సు పైబడింది. అడవంతా వూరికే తిరిగే ఓపిక కూడా ోయింది. అది పసిగట్టిన జంతువులేవీ దాన్ని ఖాతర వేయటంలేదు. తమంత తాముగా దగ్గరకు రావటం ను.

"ఛీ...ఛీ...పిదప కా ం...పిదప బుద్ధులు..." అనుకుంది పులి చిరాగ్గా. ీ సంగా వుంది. అయినా తప్పలేదు. ఆకలీ, నీరసం కలిసేసరికి కోపంకూడా వచ్చేసింది. "ఈరోజు అడ ంతా తిరుగుతాను...కని పించిన జంతువునల్లా మిం స్తాను...!" అనుకుంది. కచ్చగా బయల్దేరింది పులి.. ఎరకోసం...)

**ఆ** బ్రహ్మాండమైన రెండంతస్థుల మేడలో....రెండో అంతస్థుమధ్యలో పెద్దగదిలో డబుల్‌కాట్‌మీద, ఫోమ్‌బెడ్‌మీద "అలవైకుంఠ పురంబులో...నగరిలో....ఆమూల సౌధంబులో...."అన్నట్లు పడుకుని వున్న పులి....పులి అని అందరూ చెప్పుకొనే గోపాలరావు ఎందుకో అస్థిమితంగా వున్నాడు. ఏదో కోపం, మరేదో తాపం, ఇంకేదో భయం ఆయనగారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

ఆ గదిలో నేలమీద, నేల కనిపించకుండా కార్పెట్ వుంది. కార్పెట్‌మీద ఆరడుగుల పొడవు, అంతకు తగిన వెడల్పూ వున్న పులిచర్మం పరచివుంది. పులిచర్మానికి పెద్దపులి తలా, కళ్ళస్థానంలో గాజుకళ్లు (నిజంకళ్ళు అనిపించే భ్రమ కల్పిస్తూ), కాళ్ళూ, గోళ్ళూ, పొడవుపాటి తోక (పంజా) వున్నాయి. ఏరాత్రి వేళల్లోనో, ఎవరేనా కొత్తవారు గబుక్కున చూస్తే...బ్రహ్మాండమైన పులి విశ్రాంతిగా పడుకొని తమవేపే చూస్తున్నట్లనిపించి గుండె ఝల్లుమంటుంది క్షణ కాలం. ఆ చర్మం గోపాలరావుకు చాలా ఇష్టం. ఓ జమీందారు స్నేహితుడు స్వయంగా చంపి, పంపిన పులి చర్మం అది. చాలామంది రెండుమూడువేల రూపాయలవరకు ఇస్తామన్నారు. విదేశాల్లో ఇలాటి చర్మాలకు గిరాకీ వుందని. గోపాలరావు ససేమిరా అన్నాడు. ఆ పులి చర్మం....ఆ తల....తన దర్పానికీ, రాజసానికీ చిహ్నంగా వున్నాయని ఆయన అభిప్రాయం.

ఈ రోజు కనకం ఇక్కడికి వస్తానని ప్రపంపింది. తెలిసిన మనిషి ఒకరు వస్తుంటే "నిద్రపోతారేమో। లుకొని వుండమను, చాలా మాట్లాడాలి" అని కూడా చెప్పిపంపిం ఏం మాట్లాడాలను కొంటోందో। నిద్ర....ఛీ...తల్చుకొంటేనే వమానంగా వుంది. కనకం వస్తోంది. చెప్పటానికా? ఎగతాళి చేస్తు ా? ఛీ....ఛీ....ఇంత బతుకు బతికి ఒక ఆడపిల్ల దగ్గర....అదీ తనక సే షుమారు నలభై సంవత్సరాలు చిన్నదైన ఆడదాని దగ్గర....తప్ప సినట్లు తలవంచుకో వలసిందేనా?

ఏమీ తోచక పులిచర్మం చుట్టూరా ఇ గా ఇటూ తిరుగుతున్నాడు గోపాలరావు.

గోపాలరావు కథేమిటో ఆ చర్మానికీ ఆ గది గోడలకూ క్షుణ్ణంగా తెలుసు. ఆయనగారి ఆలోచనలను అనుభవాలనూ అవి ఎన్నో ఏళ్లుగా చూస్తున్నాయి కాబట్టి.

గోపాలరావుకు ఇప్పుడు డెబ్బై ఏళ్లు పై డ్డాయి. అయితేనేం? కాయకల్ప చికిత్స పొందినవాడిలా దృఢంగా వున్నాడు. ఎన్నో మేకల్ని సునాయాసంగా మ్రింగి, త్రేన్చిన పులిలా గంభీరంగా వున్నాడు. వయసులో వున్నప్పుడు నిజంగా : లానే గర్జించేవాడు. హడలగొట్టేవాడు. ఆయన గదిలో వున్న పు చర్మం పిల్లలకేగాక పెద్దలక్కూడా పెద్ద అట్రాక్షన్. "పులి గో రావు" అంటారు ఇప్పటికీ. రెండేళ్లుగా బ్లడ్ ప్రెషర్ వచ్చేసింది. ె -పెట్టడంలేదు.

గోపాలరావు మాంచివయసులో వుండగ జమీందారీ వుండేది. అది పోయాక కూడా ఆయనగారికేం లోటురాలే దాచిన బంగారం, దాచిన భూములు కొంతభాగం మేడల రూప లో రూపాంతరం చెందాయి, చేసిన కాంట్రాక్టులన్నీ డబ్బు రాసు పోశాయి. ఇలాటి రెండంతస్థుల మేడలు ఆరున్నాయి. రెండు క న్నాయి. ఎప్పుడో పట్టణ ఆస్తులమీద సీలింగ్ వస్తుందని ఎవరేనా ంటే ఆయన వాళ్ళ కేసి అచ్చు పులి అమాయకమైన మేకపిల్లకేసి చూచినట్లు జాలిగా చూస్తారు. గది గోడలు అదిరిపడేలా నవ్వుతార అంతే. ఆ పనే చేస్తారు।

ఆయన భార్య శ్రీదేవి. ఆమె కాపురా కి వచ్చాకే గోపాలరావుకు సిరి పొంగిందంటారు అందరూ. ఆమె స్తమానూ వ్రతాలూ నోములూ, ఉపవాసాలూ, పూజలూ, పేరంటాలూ చేస్తుండేది. వచ్చేపోయే ఆడవాళ్ళతో, బంధువులతో ఇల్లెప్పుడూ కి కిటలాడుతుండటం ఆమెకు సరదా. కాని భర్త హాబీలు తెలిసేస బెదిరిపోయింది. మొదట్లో గుర్రపుస్వారి ఆయనగారి హాబీగా వుంె . అది మోటు అనిపించాక, కారు స్పీడ్‌గా డ్రైవ్‌చేయటం హాబీ మార్చుకున్నారు. ఇంట్లో అస్తమానూ కొత్త కొత్త ఆడవాళ్ళు ( టటం పోవటంతో తనకు నచ్చిన అందమైన ఆడవాళ్లను ముఖ్యం తనకంటే వయసులో చాలా చిన్నవాళ్లయిన వాళ్లని మచ్చికచేస వటం, రెండో అంతస్థులో పులిచర్మం పరచివున్న తన ప్రత్యేక న గదిలోకి పిల్చి కెళ్లడం మొదటి సరదాగా మార్చుకున్నారు.

నోములూ, వ్రతాలలో మునిగివున్న శ్రీ ి అందరూ తనని సాక్షాత్తూ "దేవీ స్వరూపం" గా పొగుడుతూవు టే మురిసిపోతూ మొగుడి సరదాగురించి తెలుసుకొనేసరికి చాలాకా పట్టింది. తెలిశాక చాలా బాధపడింది. "మగవాడికి ఇలాటి సరదాలుండటం తప్పు" అన్న భావంకంటే కూతురు, కోడలు, మనవరాలు, చెల్లెలు ఇలా వరసయ్యే స్త్రీలతో కూడా ఆయన ప్రణయం నిరభ్యంతరంగా సాగిపోతున్నందుకు హడలి పోయింది। పులికి, మేక, జింక, ఆవు, దూడ, గేదె అన్న భేదం లేకపోవచ్చు. కానీ మనిషికి వావివరుసలలో కొన్ని నియమాలున్నాయి. ప్రణయంలో ఆ నియమాలు తప్పి ప్రవర్తిస్తే మనిషి పశువుకంటే హీనమౌతాడు.

భర్తతో పోరి పోరి చెప్పింది. గోపాలరావు పులిలానే నవ్వాడు. "వాళ్లేం నా స్వంత కూతుళ్లూ, కోడళ్లూ, చెల్లెళ్లూ, మనమరాళ్లూ కాదుగా? నా ఆస్తినీ, అంతస్థుచూచి వచ్చేవాళ్ళు. ఎవరయితేనేం? పాపమేదేనా వుంటే నా ఆస్థిదికానీ, నాదీ, వాళ్లదీ కాదు శ్రీదేవీ। మరో రహస్యం చెప్పనా? ఇలాటి పడుచుపిల్లలతో కాలం గడుపుతుంటే, మగాడికి ఓ పట్టాన ముసలితనంరాదు. నీ మొగుడు చిరంజీవిగా వుండాలనీ నువ్వు ముత్తైదువగా దాటిపోవాలనీ నీకు లేదూ?" అన్నాడు.

శ్రీదేవి మరేం బదులు చెప్పలేదు. అందాకా తమకు పిల్లలు కలగలేదే అన్న బాధ ఆమెను అహరహం వేధిస్తుండేది. భర్త అభిప్రాయాలూ, మనస్తత్వమూ, ప్రవర్తనా తెలిసాక అర్థంచేసుకొన్నాక, "భగవంతుడా। నాకు పిల్లలొద్దు. పొరబాటునకూడా ఇవ్వొద్దు. ఆ తండ్రి బుద్ధులే వాళ్లకి వస్తే అసలు మనుషులలో వావివరుసలనే ధ్వంసంచేసే రాక్షసులు మాత్రమే మిగిలిపోతారేమో।" అని రాత్రింబగళ్లు ప్రార్థించింది. ధర్మానికీ, పురుషార్థానికీ, మానవత్వానికీ కూడా అక్కరకురాని భర్త సహుచదనం, చిరంజీవత్వం ఎందుకో ఆమెకు బోధపడలేదు.

చిన్నప్పుడోసారి బామ్మ ఓ కథ చెప్పింది.

పులి సంతతి ప్రపంచమంతా మందలు మందలుగా పెరిగిపోవాలని పులికి కోరిక కలిగి, బ్రహ్మను గూర్చి తీవ్ర తపస్సు చేసిందట. బ్రహ్మ ప్రత్యక్ష్యంకాగానే "ప్రతి ఈతకూ నాలుగునుంచి ఆరువరకూ పిల్లల్ని కనే వరమివ్వు।" అందిట. అలాగే నన్నాడు బ్రహ్మ. మనుష్యజాతీ, జంతుజాలమూ, "ఇదేం వరం దేవుడోయ్।" అని హడలిపోయారు. బ్రహ్మ నవ్వి వూరుకున్నాడు.

ఆనాటినుంచీ ఈనాటివరకూ పులి ఈత ఈతకూ నాలుగునుంచి ఆరువరకూ పిల్లల్ని కంటోంది. కానీ ఈనిన ఆ శ్రమలో ఆకలిలో తన పిల్లల్ని తనే కొరికి చంపేస్తుంది. ఒకటో అరో బ్రతికితే యెక్కువ। గోవు ఈతకు ఒక్కటే దూడను కన్నా గోసంతతి పెరుగుతూనే వుంది। క్రూరమృగాలు ఏనాడూ మందలుగా అభివృద్ధి చెందవు। అలా అనుకుంటూనే ఆమె ముత్తైదువగానే దాటిపోయింది. గోపాలరావు లంకంత మేడలతో అంతులేని డబ్బూ, ఆస్థితో స్వేచ్ఛగా మిగిలిపోయాడు. ఎందరో తమ పిల్లల్ని ఇస్తామన్నారు. పెళ్ళి ప్రతిబంధకమని వద్దన్నాడు.

ఆ భవనంలో ఆరువాటాలలో ఆరుకుటుంబాలవాళ్లు కాపురాలుంటున్నారు. చివరివాటాలోని గుమాస్తా భార్య పెద్ద అందగత్తె గాకపోయినా పడుచుపిల్ల. ఆస్తికోసం "మామయ్యా।" అని వరసకలిపి మేడమీది గదిలోకి వస్తోంది చనువుగా. గుమాస్తాకూ, గుమాస్తా తల్లికీ

కూడా ఆ సంగతి తెలుసు. వాళ్లక్కా లపీంది డబ్బు. ఎప్పుడో ఇస్తాడన్న ఆశ.

వంటచేసిపెట్టే వనజాక్షి సరేసరి ... నికి ఓ మేడలో రెండు గదుల వాటా (తన తదన రం) ఇస్తానని చెప్పాడోసారి. అది ఎప్పుడు పిలి అప్పుడొస్తుందీ గదిలోకి. ఓ గ్రామంలో తన పొలాలు అజమాయిషీచేసే ఓ పేదకుటుంబంలో అక్క. చెల్లెల అక్కకూతురు అందరిచేతా సేవలు చేయించుకుంటు చెక్కిళ్లు నిమురుతూ, వల్పం గడుపుకుంటూ ఆ వి ం కాస్త (తదనంతరం) ఇస్తానని ఎర వేశాడు.

కొత్త పేదరికం....వాసన తగిలి చోట వాళ్ల పరిస్థితులను ఆసరా చేసుకుని ఎరవెయ్యట గోపాలరావుకు స్పెషల్ ఇంటరెస్ట్ అయిపోయింది. త్మాభిమానంగల వాళ్లు అందకపోయినా అది లేని వాళ్ల సులువుగా లాగేస్తున్నారు.

వయసు వచ్చేకొద్దీ ముసలితనం స్తోందని భయం కలిగినప్పటి కోర్కె మరీ ఎక్కువై పోయిం దాయనగారిలో. తనకోసం (తన డబ్బా స్తి ఎరగావేస్తే ఇవ్వకున్నా) ఎందరో పడుచులు ఎగబడి వస్తునా రనీ 'ఎగో' తృప్తిపరుచుకుంటున్నాడు.

చివరి ఎరగా కనకం దొరికింది


రాజేశ్వర్రావు చాలా దుడు స్వభావంగలవాడు. అదేమంటే విప్లవం...విప్లవం అంటాడు. ఏ గ్యోగంలోనూ కుదురుగా పట్టుమని ఆరునెలలు వుండలేదు. అది ఘపెటిన చోటల్లా ఆదర్శాలూ, ఆత్మాభిమానం అంటూ ఎదుటివాళ్ల తన్నేంత పనిచేసి ఉద్యోగం వదులుకొని రావటం అతగాడికి అలవా టైపోయింది.

కొడుకేదో సంపాయించిపెడత ని ఆశపెట్టుకున్న సుందరమ్మ. సుబ్బరామయ్యగారి కిదో తలనొప్పిగా మారింది. కట్టుకున్న కనకమహాలక్ష్మి (కనకం అంటారంతా) కి సరే . ఏరోజు కాస్త ఆలస్యంగా భర్త వచ్చినా ఏదో గొడవై వీ ధంతా వెనకవస్తోందేమోనని భయం కలుగుతోంది. కుదురైన ఉ ్యగమూ, పోషణాలేని భర్తకు భార్యగా ఆ అమ్మాయి ఇటు పుట్టినిం , మెట్టినింటా కూడా అలుసై అవమానాలతో విసిగిపోయింది. ఏ ారుమూల పల్లెప్రాంతంలోనో ఎవరి జోలీ సొంఠీ లేని బ్రతుకు వేదేనా ఏ దేవుడేనా తమకు చూపిస్తే చాలని వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంది. సరిగ్గా ఆ సమయంలో దేవుడిలా వూడిపడ్డాడు గో లరావు.

కనకం పేరుకు తగ్గట్టే బం స బొమ్మలా వుంటుంది. దారిద్ర్యంతో మొగుడి తిక్కచేష్టలతో సిగిపోయివుంది. ఎర సరిగ్గా వేస్తే కనకాన్ని గెల్చుకోవటం ఏమ త కష్టం కాదనిపించింది ముసలిపులికి. దూరపు చుట్టరికం ఆసరాగా రికింది.

"సుందరమ్మక్కా! రాజాన నాదగ్గర గుమాస్తాగా వేసుకుంటాను. ఆ మారుమూల పల్లెలో.... న్న లంకంత మేడ ఇంటి మనుషులు లేక, దీపంపెట్టే దిక్కులేక ాజులుపట్టిపోతోంది. కాస్తంత పొలమూ బీడుగా పడివుంది. నా ాలాలూ, మేడలూ, బాడుగలూ,

సైన్స్ మాస్టారు:




జమఖర్చు చూసుకుంటూ నే వెళ్లినప్పుడు నాకింత వండిపెడుతుంటారు రాజా, కనకం. మనవాడూ, నమ్మకమైనవాడని వెదుక్కుంటూ వచ్చాను!" అన్నాడు ఎర (కనకం) కేసి ఆశగా, ఆకలిగా చూస్తూ.

సుందరమ్మ. సుబ్బరామయ్య, కనకంలకు దేవుడనేవాడు యెక్కడో వుంటాడని తెలుసుగానీ, ఇలా కారులో వచ్చి కోరిక తీరుస్తాడని తెలీదు. అప్పటికప్పుడే ఒప్పుకున్నారు.

"నా ఆత్మాభిమానం దెబ్బతిననంతవరకే వుంటాను!" అన్నాడు రాజేశ్వర్రావు అలవాటు ప్రకారం.


"నీ ఆత్మాభిమానం, గాడిదగుడ్డూ! నీ పెళ్లాం పులిలాటి నా ఆస్తికీ, డబ్బుకూ, దాసోహం అన్నాక. పిల్లిలా నువ్వే పడివుంటావు!" అనుకున్నాడు లోలోపల. "సర్లేవోయ్!" అన్నాడు పైకి నవ్వుతూ. కనకం మాత్రం మరీమరీ చెప్పింది. ఒకవేళ రాజేశ్వర్రావుకు ఆత్మాభిమానం, ఆదర్శాలు లాటి పైత్యం ప్రకోపించినా తను చిన్నప్పట్నుంచీ పేదరికంలో, కష్టాలలో పెరిగిన పిల్ల కాబట్టి పొలంపనులు చేతనౌననీ ఎలాగోలా మేనేజ్ చేయగలననీనూ.

పులి సంతోషించింది.

"రేపు బయల్దేరండి కారు తీసుకవస్తాను!" అన్నాడు.

"అలాగే పెదనాన్నా!" అంది సంబరంగా కనకం. పరస గతక్కుమనిపించినా అలాటివెన్నో మ్రింగివచ్చినవాడవటంవల్ల అప్పటికప్పుడే సర్దుకున్నాడు.

మర్నాడే, గోపాలరావు కనకాన్నీ, రాజేశ్వర్రావునూ కారులో పల్లెకు పిల్చికెళ్ళాడు. పాతకాలంనాటి పెద్ద మేడలో, క్రిందిభాగమంతా తెలిసినవాళ్లకు కొద్దిపాటి అద్దెకిచ్చి, మేడమీది పోర్షనంతా ఆరుగదుల వాటా, చిన్నజంటకు కేటాయించాడు. "ఈ ఇల్లు మీ స్వంతం అనుకోండి. ఓ పాడి బర్రెను కొంటాను. నా తదనంతరం మీకేదో దారి వుండేలా చూస్తాను. నా ఇష్టంవచ్చినపుడు ప్రశాంతంగా కాలంగడపాలనుకున్నప్పుడు వస్తాను. నా ఇష్టంవచ్చినన్ని రోజులుండి వెళ్తుంటాను!" అన్నాడు.




రాజేశ్వర్రావు గంభీరంగా తలూపాడు. కనకం కృతజ్ఞతనిండిన కళ్లతో చూచింది. ఆమె అంతరాంతరాల్లో "తదనంతరం సంగతి దేవుడెరుగు" ప్రస్తుతం భుక్తిగడవటానికీ, గౌరవంగా బ్రతకటానికీ మార్గం చూపించాడు మహానుభావుడు!" అనుకుంది.

"వెళ్లొస్తాను!" అన్నాడు కారులో కూర్చుంటూ.

"మీ ఇష్టంవచ్చినప్పుడు మీ స్వంతకూతురు ఇక్కడ వుందను కొని రాండి పెదనాన్నా!" అంది కనకం.

కారు కదిలిపోయింది.

కనకానికీ, రాజేశ్వర్రావుకూ పట్టిన అదృష్టానికి, గోపాలరావు మేడలో వాళ్లంతా ఒక్కసారిగా ఈర్ష్యపడిపోయారు.

"నామీద మోజు తీరింది కాబోలు!" అంది నిష్ఠూరంగా గుమాస్తా భార్య.

"ఛ....ఛ....ఏమోజు ఆమోజే!" నవ్వాడు. "తదనంతరం నిన్ను మర్చిపోనులే!" అన్నాడు.

"ఇక నేనెందుకూ?" అంది వంటావిడ ఏడవబోతూ.

"పిచ్చిముండా! పందిరి ఇల్లూకాదు, పరదేశి మొగుడూ కాదని నువ్వు నువ్వే మరొకరు మరొకరే! తదనంతరం నీకిస్తానన్న రెండు గదుల వాటా...."

వంటావిడ నోరు మూతబడిపోయింది.

కాస్తోకూస్తో చనువున్నవాళ్లంతా, తమస్థానం పోతుందేమోనని బాధపడ్డారు, భయపడ్డారు. అందరికీ తెలివిగా నచ్చచెప్పాడు.

"ముసలినక్క వెధవ! ఏ ఆస్తైనా అడుగుతున్నాడు. ఏదో కాస్త ఆస్తి ఇస్తాడని ఆశ!" అని సరిపెట్టుకున్నారంతా.

ఎవరికివారుగా ఒకరికి తెలియకుండా మరొకరు పల్లెకు ప్రయాణమైపోయారు. కనకంతో గోపాలరావు మనస్తత్వాన్ని గురించి చెప్పకనే చెప్పారు. "జాగ్రత్త! అసలే ముక్కుమీద కోపం మీ ఆయనకు! కాపురం అల్లరి అవుతుందేమో" అని హెచ్చరించి తిరిగి వచ్చేశారు.

కనకం మొదట నమ్మలేదు. ఇంతమంది కలిసికట్టుగా చెబుతుంటే నమ్మకపోవటం ఎలా? కొందరైతే స్వయంగా ఆయనగారి చేతులలో పతితులమైనామని చెప్పుకొంటుంటే!

రాజేశ్వరరావు స్వతహాగా మంచివాడు. భార్యంటే వచ్చే ప్రేమ. ఎటొచ్చీ ఆదర్శాలే అతగాణ్ణి కుదురుగా బ్రతకనివ్వటం లేదు.

రాజేశ్వర్రావుతో మెల్లిగా చెప్పింది కనకం.

"మనం వచ్చింది నమ్మకంగా పనిచెయ్యడానికి. చేద్దాం. ఆయన ఆస్తితో, డబ్బుతో ప్రవర్తనతో మన కేం అక్కరలేదు. మితిమీరి ప్రవర్తిస్తాడా బుర్ర పగల గొడతాను ముసలివెధవని!" అన్నాడు.

భర్త అన్నంతపనీ చేస్తాడని తెలుసు. ఈ కాస్త భుక్తీ పోగొట్టుకుంటే... తిరిగి ఏలాటి భయంకరమైన జీవితం సాగించాలన్నదీ తెలుసు. కూతురు వరసయ్యే తను, పెదనాన్న వరసయ్యే ముసలివాడు ఆయన.

ఈ ఆస్తి.... ఈ పులిమేక ఆట.... చూద్దాం.

కనకం చాలా అమాయకురాలు. అవసరమైతే ఆమె చాలా ఆలోచిస్తుంది. దూరపు ఆలోచనతో, భర్త బస్తీకి వెళ్తుంటే కావలసిన వస్తువులన్నీ తెప్పించుకుంది.

వారం తిరిగేసరికి, గోపాలరావు కారులో వచ్చాడు. పళ్ళూ, పూలూ, కూరలూ, చీరలూ తెచ్చాడు. సందడిగా తిరుగుతూ కబుర్లు చెప్పాడు. కనకం కన్నకూతురిలానే, వంటలు, పిండివంటలు చేసింది. కొసరికొసరి తినిపించింది.

అలా రెండునెలలు జరిగాక, రాజేశ్వరరావు, కనకంల మీద ఆర్థికపరమైన విజయం సాధించాక అసలు పథకంలోనికి దిగాడు గోపాలరావు.

తను వచ్చినరోజు సాయంత్రమే రాజేశ్వర్రావును కారులో, అర్జంటు పనిమీద మూడురోజులు ఇటుకేసి రాకుండా పొరుగూరు తోలేశాడు.

కనకం చూస్తోంది. పెద్దాయన బుర్రమీసాల మాటున కోరిక వాసన వచ్చింది. పులి వస్తున్న వాసన పసిగట్టిన మేకపిల్లలా క్షణ కాలం గజగజ వణికింది లోలోపల. అంతలోనే ధైర్యం తెచ్చుకుంది.

వేణ్ణీళ్ళు తోడింది, వేడివేడిగా అన్నం వడ్డించింది. అన్నం తింటూ కనకంతో తన ఆస్తి ఎన్ని లక్షలు విలువచేసేదీ చెప్పాడు తనకు. "లాయల్" గా ఎవరుంటారో వాళ్ళకే ఎక్కువ భాగం ఇవ్వ దలచాననీ చెప్పాడు. కనకం తలూపింది. అదృష్టవంతులకే అది దక్కుతుందని పీటమీదనుంచి లేచాడు.

"ఆ అదృష్టం మాకు పడితే బావుండు!" అంది నవ్వుతూ కనకం. ముప్పై ఏళ్ళ లోపు వయస్సూ, ఐదడుగులు మాత్రమే పొడవూ వున్న కనకం డెబ్బైఏళ్ళ వయసూ ఆరున్నరడుగుల పొడవూ వున్న పులి లాటి గోపాలరావును తిన్నగా చదువుతోంది. స్టడీగా చూస్తోంది.

"డబ్బూ ఆస్తి వుంటే ఏ తప్పుచేసినా ఫర్వాలేదు. అవి లేకుండా వుట్టి ఆదర్శాలు భోజనం పెట్టవు!" అన్నాడు.

"అవును పెదనాన్నా! అక్షరాలా వి ం!" అంది నవ్వుతూ.


"ఈ మేడంటే నీ కిష్టమేనా?" అన్నా ు అదోలా నవ్వుతూ.

"ఈ మేడేమిటి! ఈ మేడలాంటి మీ ే లన్నీ నచ్చే ఇష్టం. వీటిల్లో ఒకదాన్లో చావాలని వుంది '' అంది కిల కిల నవ్వుతూ పసిపిల్లలా.

"ఈ మేడ నీకు రావాలంటే...." అ ోయాడు.

అందుకుంది "మాకు ఋణం వుంటా  మీకు బుద్ధి పుట్టాలి!" అంది అన్నంముందు కూర్చు టూ.

గోపాలరావు నవ్వుకున్నాడు. చిన్నది దారిలో పడుతోంది. ఈ మూడురోజులూ ట్రయల్స్. నై ికంగా తప్పు చేశామన్న ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్  దానిలో కలిగించి, వదిలేశాలు ఇక చెప్పుక్రింద ే లా పడివుంటారు. గదిలోకిపోయి తెల్లని పరుపుమీద పడుకున్నాడు.



అన్నంతిని వంటిల్లు సర్దుకొని యన గదిలోకి వచ్చింది కనకం. వేడి పాలగ్లాసు ఇచ్చింది. "ఇవి ాగి పడుకోండి పెదనాన్నా! పడుకోబోయేముందు గోరువెచ్చటిపాలు ఆరోగ్యానికి మంచిది" అంది. అందుకున్నాడు.

"నిద్రవచ్చేవరకూ కబుర్లు చెప్పనా" అంది కాస్త దూరంలో కుర్చీలో కూర్చుంటూ.

"చెప్పు!"

తన చిన్నప్పటి కష్టాలూ, స్కూ ు ముచ్చట్లూ, తల్లి లేక పోయినందువల్ల పడిన బాధలు ఏవేవో చె ుతోంది. క్రీగంట ఆయన్ని కనిపెడుతోంది.

ఓపిగ్గా వింటున్నాడు. ఒక్క ారిగా బెదరగొట్టకూడదు. వయసు పిల్ల, రభసకాకూడదు. ఎంచే ే సాయంత్రంనుంచీ ఏదో అలసటగా మత్తుగా వుంది. అన్నం ిన్నప్పట్నుంచీ కళ్ళమీదకు తరుముకువస్తోంది.

"ఊ" కొడుతూనే నిద్రలోకి జారిపోయాడు.

"పెదనాన్నా!"

"ఊఁ" ఎక్కడో పలికాడు.

"పిచ్చిపెదనాన్న! అప్పుడే నిద్రపో ాడు పాపం!" నిండుగా దుప్పటికప్పి, తన గదిలోకి వెళ్ళిపోయింది కనకం.

తెల్లారి బాగా పొద్దెక్కాకగానీ మె కువరాలేదు గోపాలరావుకు. ఇంకా నిద్రపోవాలనిపిస్తోంది, బద్ధకంగా ుంది.

"పెదనాన్నా! నిద్రలేవారా? రా  నేను కబుర్లు చెబుతూనే వున్నాను. మీరు నిద్రపోయారు. ప్రయా  బడలిక అయివుంటుంది. పెద్దతనం పైగా బ్లడ్‌ప్రెషరూ కదా! యంనుంచీ నాలుగుమార్లు వచ్చాను లేవారేమోనని. పళ్ళ తోముకో ండి, కాఫీ ఇస్తాను!" అని వెళ్ళింది. అప్పుడే విరిసిన పారిజాతంలా స్నానంచేసి, జడవేసుకుని, బొట్టుపెట్టుకొనివుంది కనకం.

పెద్దతనం....బ్లడ్‌ప్రెషర్....చీ మొద్దు నిద్ర! ఒక్క రాత్రి ట్రయల్స్ పాడైపోయాయి. అసలు త  నిద్రలేచేసరికి ఒంటిమీద సరిగా బట్టలులేవు తనకు! అంత మొద్దులా ఏనాడూ పడుకోలేదు ఎందుకో మొదటిసారిగా సిగ్గుపడ్డాడు గోపాలరావు.

రోజంతా బద్ధకంగానే వుంది. మధ్యాహ్నం భోజనం కాగానే నిద్ర ముంచుకువచ్చేసింది! సాయంత్రం లేచి, భోజనంచేసి మళ్ళీ నిద్ర!

"ఏమిటి పెదనాన్నా! కబుర్లు చెప్పమంటారు! మీరు నిద్ర పోతారు!" అంది కనకం నిష్ఠూరంగా. అంతలోనే సర్దుకొని "నాదే పొరబాటు. పెద్దవారు ఎక్కువసేపు మేలుకోలేరని గ్రహించలేక పోయాను!" అంది.

మరునాడు ఉదయం....

నిజంగా భయపడ్డాడు గోపాలరావు. ఇంత బద్ధకం, ఇంత నిద్ర, సన్నగా కాళ్ళూచేతులూ పీకడం, పూరికే మత్తుగా పడుకోవాలనిపించటం, బాబోయ్! నిజంగా ముసలితనం పైనబడిపోయిందేమో! ఇక తను తన "ఇగో" సంతృప్తిపరుచుకోగలిగిన స్థితిలోకూడా లేదేమో!

ఆ సాయంత్రం పట్టువదలని విక్రమార్కుడిలా అన్నిపనులు కరెక్టుగా పూర్తి చేసుకుని రాజేశ్వర్రావు వచ్చేశాడు.

"మీరలా వెళ్ళారు! లంకంత ఇంట్లో ఒంటరిగా వున్నాను! కాస్త పెద్దతోడు పెదనాన్న వున్నారనుకుంటే కుంభకర్ణుడిలా నిద్ర పోతున్నారాయన రాత్రింబగళ్ళు! భయమేసి చచ్చాను!" అంటోంది కనకం.

కారులో వెళ్ళిపోయాడు గోపాలరావు.

మరోసారి ఎంతో ప్లాన్ వేసుకవచ్చాడు. అలాగే జరిగింది. గోపాలరావుకు ఎంచేతో దిగులుగా వుంది. కనకం తనని గురించి "నిద్రశనివెధవ" అనుకొంటోందా? "బ్లడ్‌ప్రెషర్ పేషెంటు ముసలి వెధవ!" అనుకొంటోందా? తనింత వెధవలా నిరూపించుకున్నాడేమిటి? ఏదో "కాన్ఫిడెన్స్" పోతోంది. తనింక "పడుచుదనం వున్న పెద్దవాడి"లా ప్రవర్తించలేదేమో!

ఈసారి ఎలాగైనా నిద్రను జయించితీరాలి అనుకున్నాడు గోపాలరావు. ఆరోజు రాత్రి కనకానికి తెలుసుకుట్టింది. కనకం పెద

బొబ్బలతో వూరువూరూ వొగయ్యారు. తేలు కనిపించలేదు. నిద్ర ముంచుకువస్తోంది గోపాలరావుకు.

"ఆయన వూళ్లో లేరు. ఈ పెద్దాయన వున్నాడనుకుంటే ఈయనగారి కొకటే నిద్ర! భుక్తికి జరక్కగదా పెనిమిటీ, నేనూ ఈ అగచాట్లు పడటం. ఈరోజు నా కేదేనా అయితే నాకెవరు దిక్కు? ఆయనకెవరు అండ?"

నిద్రతో బరువెక్కుతున్న రెప్పలు ఎంతగా విడదీద్దామన్నా సాధ్యంకావటంలేదు గోపాలరావుకు. కనకం అంత ముందూ ఏడుస్తూ అంటున్న మాటలు ఒకటీ అరగా వినబడి నిద్రలో కలిసిపోయాయి.

మర్నాడు జనంముందు తలెత్తుకోలేకపోయాడు.

"కన్నకూతురిలా చేస్తోంది మీకు. పాపం ఆ ఆడకూతురికి దిక్కులేకపోయింది రాత్రి. మీరు ఒకటే నిద్ర!" అన్నాడు కరణం ఈసడింపుగా.

"ఆ! ఏదో బాధపడ్డాను. పెద్దాయన అంతమాత్రం యేం చేస్తారు? వయసు పైబడ్డాక, శరీరం స్వాధీనంలో వుంటుందా? ఇంకా నయం. అస్తాయిస్తంలో ఏదో చేయబోయి తోచేసి, ఇల్లంతా గల్లంతుచెయ్యకుండా పడుకొని నిద్రపోయారు. అంతే చాలు!" అంది ఓదార్పుగా!

"పాపం! ముత్యంవంటి పిల్ల. నీ ఆస్తంతె ఇచ్చినా ఇట్లాంటి బిడ్డ దొరకదు గోపాలయ్యా!" అన్నాడు పెద్దవయస్సు తాతయ్యో కాయన.

"ఆస్తులగొడవెందుకులెండి! కాలూ కన్నూ వుండగానే చేశా మని మాకూ, చేయించుకున్నాడని ఆయనకూ మంచిపేరు వచ్చేలా చల్లగా దాటిపోతే అదే పదివేలు!" అంది కనకం వినయంగా.

గోపాలరావుకు బుర్ర తిరిగిపోతోంది. ఇక ఏ ఏవిధంగానూ శక్తిలేనివాడయ్యాడు! వృద్ధాప్యం కబళించేసింది. పిచ్చి ట్రయల్స్ వేస్తే అభాసుపాలైపోవటమేగాక, పదిమందీ గడ్డి పెడ్తారు పల్లిగ్గా! మత్తుగా కూర్చున్నాడు గోపాలరావు.

"పెదనాన్నా!"

"ఏమిటి?"

"మీకా వయసు పైబడుతోంది. చాలామంది కళ్ళు మీ ఆస్తిమీద, డబ్బుమీద, ఆశలూ, పోటీలూ చాలా వున్నాయి. నాకూ తల్లీదండ్రీ ఎవరూ లేరు. అన్నీ మీరే అనుకున్నాను." కనకం ఆగింది. అవన్నీ ఐదారుమార్లు తను అన్న మాటలేనని గుర్తొచ్చి, మళ్ళీ తగా ముడుచుకు పోయాడు గోపాలరావు.

"ఈ మేడంటే ఇష్టమేనా అన్నారు నాకు చాలామార్లు. ఇప్పుడు చెబుతున్నాను ఈ మేడ, బస్తీలో మీరుంటె పెద్దమేడ, పులి చర్మం వేసివుండే గది నాకు చాలాచాలా ఇష్టం. బిడ్డలాటిదాన్ని, నోరుతెరచి అడుగుతున్నాను నా పేరట రాసెయ్యరాదూ" కుండ బద్దలుకొట్టినట్లుగా అంది.

"నా తదనంతరం...." తప్పుకోబోయాడు.

చర్రుమంది కనకం. "తదనంతరం....తదనంతరం ఇదో పాట యీ ముసలాళ్ళకి. రాత్రి తేలుగాక, పామే అయివుంటే నా తదనంత రమే మిగిలివుండేదికాదూ? ఇన్నాళ్ళూ చాకిరీ చేయించుకుని నాచేత- నా తదనంతరం రాత్రిలా నిశ్చింతగా నిద్రపోయేవాళ్ళు మీరు కదూ?"

గోపాలరావు నాలుక తడారిపోయినట్లైంది.

"చావు ఎంతలో రావాలి పెదనాన్నా! మీకైనా? నాకైనా? దాని కోసం కాచుక్కూర్చోవాలా? మీ వెర్రి నిద్ర చూస్తుంటే క్షణక్షణమూ నాకు భయమే! రాత్రివేళ, మధ్యలో ఎన్నిమార్లు వచ్చి మీ దుప్పటి సరిచేస్తుంటానో, అస్తవ్యస్తంగా పడుకొనివుండే మిమ్మల్ని సరిగా సర్దుతానో నాకూ, ఆ దేవుడికీ తెలుసు. నా కన్నతండ్రికైతే ఇలాగే చేస్తాను! ఆ సమయంలో కూడా నిద్ర మెలకువరాని మిమ్మల్ని చూస్తుంటే—శ్వాస ఆడుతోందా లేదాని తగని భయం వేస్తుంటుంది నాకు!"

గోపాలరావులోని పులి అంగుష్ఠప్రమాణంగా కుంచించుకు పోయిం దొక్కసారిగా!

"తదనంతరం అనేట్లయితే ఇక నేనా వూసే ఎత్తను. మీరు మనస్థిమితం వున్నప్పుడు మనస్పూర్తిగా రాసివ్వగలిగితే తెంపుచేసుకుని, రెండోకంటికి తెలియకుండా రాసి, రిజిష్టర్‌చేసివ్వండి రెండు రోజుల్లో. లేదంటారూ? నా కవసరంలేదు మీ ఆస్తి. మీరు మమ్మల్ని పోషిస్తున్నారు. మీ పని మేం చూస్తాం. అంతే. యజమానికీ, నౌకరుకూ వున్న సంబంధం మాత్రమే వుంటుంది మనమధ్య. ఇలా మమత, మానవత్వం నిలవ్వు!" కనకం లేచి వెళ్ళిపోయింది.

గోపాలరావు అవాక్కుగా కూర్చుండిపోయాడు. రాజేశ్వరికపులో తప్పుపట్టేందు కేమీ లేదు. కరెక్టుగా పనిచేస్తున్నాడు. కనకం అంతే! తనంత తానుగా కోరి ఇద్దరినీ పిల్చుకువచ్చాడు. తదనంతరం ఏదో ఇస్తానంటూ ఆసనాయితీగా. అందరి ఎదుటా ఎన్నోమార్లు చెప్పాడు. ఈరోజు ఎ సాకుపెట్టి వాళ్ళని పంపెయ్యటం?

నైతికంగా కనకంపట్ల సానుభూతి అందరికీ వుంది. తనింకా వెధవగా బుజువుచేసుకోవటం తప్ప మిగిలేదేమీ లేదు!

మర్నాడే కాగితాలు తెప్పించి ఈ మేడ, పులిచర్మం వున్న మేడ, రెండూ కనకం పేరుతో వ్రాయించి రిజిష్టరు చేయించేసాడు గోపాలరావు. చాలామంది యేడ్చారు. కొందరు తిట్టారు. "ముసలాడి రోగం కుదిర్చింది" అన్నారు కొందరు.

ఇది జరిగి వారంరోజులైంది.

ఈరోజు కనకం వస్తానని చెప్పిపంపింది. నిద్రపోవద్దని హెచ్చరిక పంపింది. పులిలాటి గోపాలరావు పిల్లిలా గదిలో పులి చర్మం చుట్టూ పచార్లు చేస్తున్నాడు. అదీ కథ.

"అదుగో కనకం!" అన్నాయా గదిగోడలు.

"ఏం జరగబోతోందో?" అంది పులిచర్మం కుతూహలంగా.

"చూద్దాం. విందాం." అన్నాయి గదిగోడలు నిశ్శబ్దంగా.

కనకం వచ్చింది. సోఫాలో కూర్చుంది.

"పెదనాన్నా!" మృదువుగా పిల్చింది.

"ఏమిటి?" పచార్లు ఆపి, బెడ్ మీద కూర్చుంటూ అడిగాడు గోపాలరావు.

"నిద్రొస్తోందా?" నవ్వుతూ అడిగింది.

"ఊహూ!" కుంచించుకుపోతూ అన్నాడు. నిజానికీరోజు నిద్ర రావటంలేదు.

"ఇకమీదట మీకు మంచి నిద్ర.... క ంలసినప్పుడేవస్తుంది లెండి!" అంది నవ్వుతూ.

"అంటే?"

"మీకు బ్లడ్ ప్రెషర్. వయసు పై ఒంది. ఆలోచనలు లేని, ఉద్రేకం లేని మంచి నిద్ర అవ: మని డాక్టర్ చెప్ప లేదూ!"

"నీకెవరు చెప్పారు?"

"నేనే కనుక్కున్నాను మీడాక్టర్ని. ంత ఆ స్తికి వారసు రాలిని కాబోతూ, మీ ఆరోగ్యం గురిం నాక్కాక మరెవరి క్కావాలి? రోజూ "పెర్వాపిల్" టా ట్ ఇవ్వటం మంచి దని చెప్పారు డాక్టరు. మీకూ తెలు . కానీ మీరు వాడ టంలేదు. వల్లెకు మీ రెప్పుడువచ్చి మీకిచ్చే పాలలో గాపీ. కాపీలోగాపీ కలిపి ఇచ్చేదాన్ని : త్ర. మీరుయెక్కువ ఉద్రిక్తంగా వున్నారని తోచినప్పుడు డుమాత్రలు. (ఈ మోతాదు డాక్టరు చెప్పిందే!) ఇచ్చేద ్లు! దాని ఫలితమే మంచినిద్ర! ఒళ్ళెరగని నిద్ర!"

గోపాలరావుకు తను కూ ్న్న గది గిర్రున తిరుగుతు న్నట్లుంది.


"నేను పేదరికంలో పుట్టాన పేదరికం అనుభవించాను. మీ బిడ్డలా దగ్గరకుతీశారు. బిడ్డలాటి చ: పుతోనే చేశానాపని. మేడలు నాపేర వ్రాయించుకున్నాను. అది స్పని ఈ క్షణంలోనూ అనుకో వటం లేదు నేను. ఎలాగూ మీ తద ంతరం చెల్లాచెదరై పోయే ఆస్తే ఇది. మీ కన్నకూతురికి ఇచ్చామనుక ండి. కొండంత తృప్తి, మంచి పని చేశామన్న ఆత్మ సంతృప్తి మి: ుతాయి. ఆ స్తికోసం ఆత్మాభి మానం వదిలి అసభ్యంగా ప్రవ ్తించేవారికంటే ఆ అస్తికోసమే ఆత్మాభిమానం నిలుపుకుంటూ, మీ: మానవత్వంతో సేవజేయదల్చు కున్న నే నేవిధంగా తీసిపోయానో ెప్పండి!"

గోపాలరావు పలకలేదు. నకంకేసి నిదానంగా చూశాడు. సోఫాలో ఒబ్బిడిగా కూర్చునివున్న : కం అమాయకమైన మేకపిల్లలా వుంది. పులిని మింగిన చిన్న మేక ్లలా అబ్బురంగా కనిపిస్తోంది. ఆయన సమాధానం చెప్పకపోయే రికి మెల్లిగా అంది కనకం "ఇదిగో మాత్రల సీసా! ప్రతిసారీ వారిచేత తెప్పించాను మాత్రలు. ఆ ఆదర్శాల గోలమనిషికి ఇవెందుక తెలీదు. తెచ్చావారంతే! నా దగ్గరే వుంచుకొంటాను. అవసర ైన రోజు నన్నడగండి ఇస్తుం టాను ఒక్కోమాత్ర.

మీరు అసహ్యకరమైన స ంధాలతో దగ్గరకు తీసినవాళ్ళం దరూ నాదగ్గరకొచ్చి ఏడ్చారు తమ: మిటని! ఏదో కొంత ముట్టజెప్పి పంపెయ్యండి.

ఆఖరుమాట ...ఇక అధిక ్ంగం చెయ్యను.

ఈ పులిచర్మం, పులితల ఇ ఇక్కడొద్దు పెదనాన్నా! ఎవరో నిజమైన యోగి (దొంగయోగి కాద వచ్చాడట. ఏదీ పరిగ్రహించ డట. తపస్సుచేసుకొనేందుకు లమీద పరుచుకొని దానిమీద కూర్చొని తపస్సుచేస్తే త్వరగ సిద్ధి లభిస్తుందని చెబుతుంటే




విన్నాను. మీ చేతులతో స్వయంగా కానుకగా సమర్పించండి. వృధాగా ఇక్కడ పడివుండేకంటే, ఓ సత్కార్యానికి ఉపకరిస్తుంది. ఈ గదిలో ఇన్నేళ్ళూ పెరిగిన తామస, రాజస ప్రవృత్తులకు చిహ్నంగా వున్న ఈ పులిచర్మం తీసేస్తే సాత్వికత ఆవరించుకొంటుంది.

మీలోని పులిని చంపి ప్రశాంతంగా నిశ్చింతగా వుండండి. కన్నబిడ్డలా మిమ్మల్ని చూచుకొంటాను. కాదనకండి!" కనకం లేచి నిల్చుంది. గోపాలరావు అవును-కాదు అనేలోగా ఆరడుగుల పైగా వున్న ఆ పులి చర్మాన్ని, కాళ్లూ, తోకా జాగ్రత్తగా మడిచి ఒబ్బిడిగా చాపచుట్టలా చుట్టి, నులకతాడుతో కట్టేసింది. గదంతా ఏదో ఖాళీ.... ఏదో మార్పు ఏర్పడినట్లైంది. ఆ చుట్ట భుజంమీద పెట్టుకొని, కనకం క్రిందికి దిగి వెళ్లిపోయింది.

(పులి మెల్లిగా అడవి చివరవరకూ వచ్చింది. దూరంగా మేకపిల్ల ఒకటి చెట్టుకు కట్టేసివుండటం చూచింది. ఎర దొరికిందని సంతోషించింది. మెల్లిగా అడుగులో అడుగువేస్తూ సమీపించింది. పులివాసన పసిగట్టిన మేకపిల్ల ప్రాణభయంతో అరిచింది.

ఒకటి...రెండు...మూడు...అడుగుల దూరం లోకి వచ్చేసింది పులి.

"ఢాం...ఢాం...ఢాం..."

తుపాకి పేలింది. నెత్తురు మడుగులో గిలగిలా తన్నుకొని ప్రాణం విడిచింది పులి. మాటువేసివున్న మనుషులు సంతోషంగా మంచె దిగారు.

మేకపిల్ల నిశ్చింతగా నిల్చునివుంది...పులిని మింగి నిల్చునివుంది అమాయకంగా!)

★